జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 17-4-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 312 పేజీలు: 4 వెల : రూ.7

## పలాస టు శ్రీలంక..

* పలాస-కాశీబుగ్గ జంట పట్టణంలో చర్చ
* వ్యవహారం బయటకు పొక్కకుండా నిర్వాహకులు చర్యలు
* జీడి వ్యాపార సంఘం నేతతో కలిసి ఓ రాజకీయ నేతను కలిసిన నవీన్, అనుచరులు
* ఈ దందా వెనుక ఓ వార్డు కౌన్సిలర్
* నష్టపోయిన వారు నోరువిప్పకుండా చూసే యత్నాలు

# కథనం.. పలాస టు శ్రీలంక కలకలం




**శ్రీకాకుళం క్రైం, ఏప్రిల్ 16 (వార్త):** 'పలాస టు శ్రీలంక' పేరిట 'జాతీయ వార్త'లో వెలువడిన కథనం.. పలాస - కాశీబుగ్గ జంట పట్టణంలోనే కాకుండా జిల్లావ్యాప్తంగా సంచలనమైంది. ఈ జంట పట్టణంలో ఈ కథనంపై చర్చ సాగింది. **నవీన్.. తిరుమల.. మురళి.. ఓ వార్డు కౌన్సిలర్..** తమ అనుచరులతో చేస్తున్న ఆగడాలపై బయటకు చెప్పేందుకు ఒక్కొక్కరు ముందుకువస్తున్నారు. అతని భారిన పడి ఎలా మోసపోయామన్న దానిపై 'వార్త' ప్రతినిధులకు చెప్పేందుకు ఫోన్లు చేశారు. పరువు గల కుటుంబమని.. తమ పేర్లు ఎక్కడ కూడా బయటపెట్టవద్దని సూచించారు. మరికొందరు వ్యాపారులైతే తాము ఏళ్ల తరబడి వ్యాపారం చేస్తున్నామని, ఇటువంటివి ఎన్నడూ చూడలేదన్నారు. నేటి యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదనకు అలవాటు పడి ఇటువంటి దందాల్లో దిగి మోసపోతున్నారని వాపోయారు. జంట పట్టణానికి చెందిన నవీన్‌తో పాటు అతని అనుచరులు గుంభనంగా ఉన్నారు. తమ బారిన మోసపోయిన వారు నోరు విప్పకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వారంతా కలిసి ఈ వ్యవహారం సద్దుమణిగేలా చూడాలని పలాస-కాశీబుగ్గ జంట పట్టణానికి చెందిన ఓ రాజకీయ నేత వెనుక చక్కర్లు కొడుతున్నారు. తమను దీన్ని బయటపడేయాలని కోరినట్టు తెలిసింది. అలాగే జీడి వ్యాపారుల సంఘంలోని ఓ నేత ద్వారా ఈ వ్యవహారం చక్కబెట్టే ప్రయత్నం చేస్తున్నట్టు సంఘంలోని కొందరు చెబుతున్నారు.

వీరి మాటలు విని విదేశాలకు వెళ్లిన వారు సైతం తమ పేర్లు బయటకు రాకుండా చూడాలని నిర్వాహకుడు నవీన్‌కు హెచ్చరించినట్టు తెలిసింది. అయితే ఎవరైతే మోసపోయారు వారు నోరు మెదపకుండా ఉండేందుకు ఈ దందాకు పాల్పడిన వారు తమవంతు ప్రయత్నం చేస్తున్నారు. వారు నోరుమెదిపితే తాము జైలుపాలు కావాల్సివస్తుందన్న భయంతో వారు రాజీమార్గానికి వస్తున్నట్టు తెలిసింది. నష్టపోయిన వారికి ఎంతోకొంత ఇచ్చుకునేందుకు సైతం సిద్ధపడినట్టు సమాచారం. కాగా ఈ వ్యవహారంపై పోలీసులు సైతం ఆరా తీసినట్టు తెలిసింది.

(ఈ దందా వెనుకుండి నడిపిస్తుంది ఎవరు.. తదితర మరిన్ని కథనాలు 'జాతీయ వార్త'లో త్వరలో..)

# బైపీసీ విద్యార్థులకు సువర్ణావకాశం

**శ్రీకాకుళం, ఏప్రిల్ 16(వార్త):** ఇంటర్ బైపీపీ 2024లో పూర్తి చేసిన విద్యార్థులకు బీఎస్సీ పారా మెడికల్, నర్సింగ్, బీపీటీ, ఎంఎల్‌టీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నామని బొల్లినేని మెడ్‌స్కిల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్ నాగేశ్వరరావు తెలిపారు. ఈ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 19వరకు అవకాశం ఉందన్నారు. కోర్సు పూర్తయ్యాక, ఉద్యోగం కల్పించి, ఫీజును జీతం నుంచి మినహాయిస్తామన్నారు. ఈ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులు పదో తరగతి, ఇంటర్, టీసీ, స్టడీ, కుల ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 19న సాయంత్రం 3లోగా రాగోలులోని జెమ్స్ ప్రాంగణంలోని తమ కళాశాల నందు సంప్రదించాలని సూచించారు. ఆసక్తి గల వారు పూర్తి వివరాలకు 9121999654, 7680945357, 7995013422 నెంబర్లకు కాల్ చేయాలని కోరారు.

# మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

**-గ్రామసభ తీర్మాణమే ఆథరైజేషన్**

**-సూర్యఘర్ పథకంపై అవగాహన లేకుంటే ఎలా?**

**- సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి...**

**-ప్రకృతి వ్యవసాయం అధికారులు ఏరీ...?**

**-మండల సమావేశంలో ఎమ్మెల్యే రవికుమార్**

**-మూడు గంటలకు పైగా మండల సమావేశం**



**ఆమదాలవలస,ఏప్రిల్ 16(వార్త):** జిల్లాలో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని అందుకు తగ్గట్టుగా అధికారులు కూడా పనిచేయాలని శాసనసభ పియుసి కమిటీ చైర్మన్ స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ తమ్మినేని శారద అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసినటువంటి ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించి తద్వారా మోడల్ నియోజకవర్గంగా తయారు చేయడమే తన ప్రధాన ఆశయమని వివరించారు. అజెండాపై చర్చిలో భాగంగా విద్యుత్ శాఖ పై జరిగిన చర్చలో ఏఈ

జి.రవికుమార్ మాట్లాడుతూ విద్యుత్ శాఖ ప్రగతిపై మాట్లాడుతుండగా ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపైన సభ్యులకు పూర్తిస్థాయిలో చెప్పాలని ఇప్పటివరకు ఈ పథకానికి ఎంతమందిని గుర్తించారని సమగ్రమైన వివరాలు ఇవ్వాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఏ ఈ సమగ్రంగా వివరించక పోవడంతో ఏ ఈ సమాధానం పై ఎమ్మెల్యే మండిపడ్డారు. ఎమ్మెల్యే ప్రశ్నలకు ఏ ఈ పొంతనలేని సమాధానం చెప్పడంతో ఎమ్మెల్యే ఆగ్రహం చెందారు. సమావేశాలకు వచ్చినప్పుడు సమగ్రమైన సమాచారం లేకుండా, ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన లేకుండా, రావడాన్ని తప్పు పట్టారు. ఇలా అయితే ప్రజలకు మీరేం అవగాహన కలిపిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తిస్థాయి సమాచారంతోనే అధికారులు రావాలని ఎమ్మెల్యే ఎలక్ట్రికల్ ఏడీకి ఫోన్లో ఆదేశించారు. ఉపాధి హామీ పథకంపై చర్చ సందర్భంగా ఏపీఓ లక్ష్మీనరసమ్మ సమాధానమిస్తుండగా గోకుల షెడ్లు నిర్మాణాల కోసం రైతులు ఎంత మంది దరఖాస్తు చేసిన ఇవ్వాలని, గొర్రెలు పెంపకం దారులకు, కోళ్ల పెంపకం దారులకు షెడ్లు మంజూరు చేయాలని సూచించారు. ఎన్ని అయినా ప్రభుత్వం నుండి మంజూరు చేయించి నిధులు తెప్పించే బాధ్యత తనదని ఇందులో పార్టీలకు అతీతంగా పథకాలు అందవ్వాలని ఆదేశించారు. గ్రామాల్లో జరుగుతున్న సిమెంట్ రోడ్లు కాలు నిర్మాణాల ప్రగతిపై సచివాలయ కార్యదర్శి, ఇంజనీరింగ్ సిబ్బందిని ప్రశ్నించగా సిబ్బంది సరైన సమాధానం ఇవ్వకపోవడంతో ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయ సిబ్బంది గ్రామాల్లో పర్యటించడం లేదని సమస్యలు తెలుసుకోవడం లేదని ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోవాలని పదేపదే చెబుతున్న చాలామంది ఉద్యోగుల్లో అలసత్వం విడనాడటం లేదని ఇలా అయితే అభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. సచివాలయ సిబ్బందిపై ఫిర్యాదులు అందితే క్రమశిక్షణ చర్యలు తప్పవని ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, పంచాయతీ కార్యదర్శులకు హెచ్చరించారు. ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ సభలు నిర్వహించాలని గ్రామ సభలో తీర్మానాలు అభివృద్ధి పనులకు ఆథరైజేషన్ అన్నారు. బిసి సంక్షేమ శాఖ పై చర్చ సందర్భంగా ఆ శాఖ సహాయ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ చంద్రమౌళి బీసీ సంక్షేమ ప్రగతిని వివరించారు. మండలంలో బీసీలు అధికంగా ఉన్నారని కార్పొరేషన్ రుణాల యూనిట్లు సంఖ్య తగ్గించారని కొంతమంది ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకువచ్చారు. గత ఏడాది పూర్తిస్థాయి బడ్జెట్ లేనందున శాఖల వారీగా నిధులు కేటాయింపు జరగకపోవడమే కార్పొరేషన్ రుణాలకు యూనిట్లు తక్కువగా మంజూరు చేశారని చెప్పారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి బిసి కార్పొరేషన్ కు బడ్జెట్లో 6000 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని జులై నాటికి పూర్తిస్థాయిలో యూనిట్లు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామంలో ఎంత వీధి వెడల్పు ఉంటే అంతమేర రహదారితో పాటు కాలువ నిర్మాణం చేపట్టాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశించారు. నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత 50 కిలోమీటర్ల పొడవు సిమెంట్ రోడ్లు నిర్మించామని, మరో 50 కిలో మీటర్లు రోడ్లు నిర్మాణం దశలో ఉన్నాయని చెప్పారు. మండల పరిషత్ గ్రాంట్ రోడ్లు నిర్మాణాల కోసం మంజూరైనప్పటికీ పలు పంచాయతీల్లో పనులు పూర్తి కాకపోవడం పై మండిపడ్డారు. తక్షణమే పనులు ప్రారంభించాలని సంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు. పంచాయతీలకు 15 ఆర్థిక సంఘం నిధులు ప్రభుత్వం 1200 కోట్ల రూపాయలు జమ చేసిందన్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా అపరశు భ్రత నెలకొంటుందని పంచాయతీ నిధులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని పారిశుధ్య పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులు ఆదేశించారు. ప్రతి ఇంటికి డస్ట్ బిన్స్ అందించి తడి చెత్త పొడి చెత్త సేకరించాలని ఆదేశించారు. గ్రామాల ముఖ్య కూడళ్ళు వద్ద పెద్ద డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ పై జరిగిన చర్చలో మండల విద్యాశాఖ అధికారి జి.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఈ ఏడాది ఎంఎంఎస్ స్కాలర్షిప్ లకు 22 మంది విద్యార్థులు ఎంపికయ్యారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ప్రగతి పై వివరించారు. ప్రకృతి వ్యవసాయ సేద్యానికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇచ్చి నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ గ్రామాల్లో మాత్రం ప్రకృతి సేద్యంపై కార్యక్రమాలు జరగడం లేదని గోడల మీద రాతలకే పరిమితువుతున్నాయని పలువురు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈసారి సమావేశాలకు ప్రకృతి వ్యవసాయ అధికారులను వచ్చే విధంగా చూడాలని ఎంపీడీవో ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి బెండి గోవిందరావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు తమ్మినేని శ్రీరామమూర్తి, ఇంచార్జ్ ఎంపీడీవో వాసుదేవరావు, తహసిల్దార్ ఎస్.రాంబాబు సర్పంచులు నూకరాజు గొండు వెంకటరమణ, ఎంపీటీసీలు బొడ్డేపల్లి సుగుణ, అన్నెపు భాస్కరరావు గృహ నిర్మాణ, వైద్య ఆరోగ్యశాఖ, వ్యవసాయ, స్త్రీ శిశు సంక్షేమశాఖ, అధికారులతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే అజెండా ప్రాప్తికి సమీక్ష దొరుకుతుండగా కొంతమంది సచివాలయ సిబ్బంది సెల్ ఫోన్ చుడటం కొస మెరుపు.



## ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

**ఆమదాలవలస, ఏప్రిల్ 16(వార్త):** ఆమదాలవలస నియోజకవర్గ టిడిపి కార్యాలయం వద్ద బుధవారం పియుసి కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు విశేషమైన స్పందన లభించింది. ఈ సందర్భంగా పలువురు గృహాలు మంజూరు చేయాలని పింఛన్లు మంజూరు చేయాలని ఇల్ల పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు ప్రజలు వినతి పత్రాలు అందజేశారు. వినతులన్నీ ఆన్లైన్ చేసి సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే రవికుమార్ దరఖాస్తుదారులకు హామీ ఇచ్చారు .

**సీవీ నాగజ్యోతి వెల్ఫేర్ అండ్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు**

## వెంకటనర్సింహమూర్తి కన్నుమూత



**శ్రీకాకుళం, ఏప్రిల్ 16 (వార్త):** సీవీ నాగజ్యోతి వెల్ఫేర్ అండ్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు, జిల్లా రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ మెంబర్ సి.వెంకట నర్సింహ మూర్తి (82) మంగళవారం రాత్రి 10.55 నిమిషాలకు గుండెపోటుతో కన్నుమూశారు. స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఉన్న సీవీ నాగజ్యోతి ఆనంద నిలయం (వృద్ధాశ్రమం) నిర్మాణ దాతగా, ఎన్నో దేవాలయాల అభివృద్ధికి విరాళాలు అందించిన మూర్తి వృద్ధాశ్రమం లోనే గత కొంతకాలంగా ఉంటున్నారు. నిత్యాన్నదాన పథకాన్ని ప్రారంభించి నాలుగేళ్ల నుంచి ప్రతీరోజు వంద మంది పేదలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసిన మహోన్నత వ్యక్తి మూర్తి. ఒక్కగానొక్క కుమార్తె నాగజ్యోతి మరణించడంతో తన యావదాస్తిని సమాజంకోసమే ఖర్చు పెడుతూ, ఆమె పేరు మీదే వృద్ధాశ్రమంలో పై అంతస్తును నిర్మించారు. కరోనా నుంచి ఈయన చనిపోయేవరకు కనీసం 3 లక్షల మందికి ఆయన భోజనం పెట్టారు. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో ఇంజినీర్ గా పని చేసి రిటైరైన మూర్తి తన జీవిత చరమాంకంలో నాగజ్యోతి ఛారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేశారు. మనుషులతో పాటు వీధికుక్కలకు కూడా భోజనం పెట్టాలంటూ ప్రత్యేకంగా వంట చేయించి మరీ ఇచ్చేవారు. ఆయన మృతి పట్ల రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహన రావు, సభ్యులు మల్లా చక్రవర్తి, దుర్గా శ్రీనివాసరావు, రెడ్ క్రాస్ కుటుంబ సభ్యులు తదితరులు విచారం వ్యక్తం చేశారు. మూర్తి నేత్రాలను రెడ్ క్రాస్ సేకరించి, ఆయన్ను అమరజీవిగా నిలిపింది.

## అంగన్ వాడీ కేంద్రాలను సందర్శించిన జిల్లా అధికారులు

**మందస, ఏప్రిల్ 16(వార్త):** మందస మండలంలోని సవరరాజపురం, డాలసరి అంగన్ వాడీ కేంద్రాలను స్త్రీ, శిశు సంక్షేమ సాధికారిత జిల్లా అధికారిణి శాంతిశ్రీ, ఐ.సి.డి.యస్ ప్రాజెక్ట్ నోడెల్ ఆఫీసర్ మణి సందర్శించారు. పీఎం జన్ మన్ కింద మంజూరు కాబడిన సవరరాజపురం, డాలసరి అంగన్ వాడీ కేంద్రాలతో పాటు బుడంబో, బొందికారి అంగన్ వాడీ కేంద్రాలు సందర్శించారు. బొందికారి కేంద్రంలో తల్లులు, గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేయించి పోషణ పక్వడా కార్యక్రమం(పౌష్టికాహారంతో కూడిన ఆహారపదార్థాలు గర్భిణి, బాలింతలు, పిల్లల ఎదుగుదల గూర్చి) నిర్వహించారు. అనంతరం గృహ సందర్శన చేశారు. ప్రాజెక్ట్ కార్యాలయం సందర్శించి, ఆఫీస్ స్టాఫ్ తో మీటింగ్ ఏర్పాటు చేసి, తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో పీఓ కె. వసుంధరాదేవి, సూపర్వైజర్లు కూడా ఉన్నారు.



# ఉద్దానం విద్యార్థిని తనీషా ప్రతిభ

**- బంగారు మెడల్ అందించిన మంత్రి లోకేష్**

**మందస, ఏప్రిల్ 16(వార్త):** మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన దున్నవూరు పంచాయతీ పితాళి గ్రామానికి చెందిన పుచ్చ తనీషా మంచి ప్రతిభ చూపింది. పుచ్చ పాపారావు, శారద దంపతుల కుమార్తె తనీషా బాల్యం నుంచి కూడా తెలుగు మీడియం విద్యాభ్యాసం చేసింది. పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి, ఏపీఆర్జేసీ పోటీ పరీక్ష రాసి, కృష్ణ జిల్లా నిమ్మకూరులో ఇంటర్మీడియట్ చదివేందుకు సీటు సంపాదించుకుంది. అంతటితో ఆగకుండా చిన్నప్పటి నుండి తెలుగు మాధ్యమంలో చదువుకున్న తనీషా ఒక్కసారిగా ఆంగ్ల మాధ్యమంలోకి వెళ్ళి, ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో బైపీసీలో 940/1000 ప్రభంజనం సృష్టించింది. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్, ల్యాప్టాప్ తనీషా అందుకుంది. ఉత్తరాంధ్ర నుంచి నలుగురు విద్యార్థులు ఎంపిక కాగా ఇందులో శ్రీకాకుళం జిల్లా దున్నవూరు పంచాయతీకి చెందిన విద్యార్థిని కావడంతో స్థానికులు ఆమెకు అభినందనలు తెలిపారు.



# శ్రీకాకుళంలో 27న మెగా జాబ్ మేళా..పోస్టర్ ఆవిష్కరణ

**-972 ఖాళీల భర్తీకి అవకాశం**

**-20 కంపెనీలు హాజరు**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 16(వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ ఎస్ డి సి) ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను బుధవారం శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్, ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సురేఖ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీ ఫార్మసీ వరకు విద్యార్హత కలిగి, 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఈ జాబ్ మేళా మేలైన అవకాశమని తెలిపారు. ఈ నెల 27న ఉదయం 9 గంటల నుండి ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల, శ్రీకాకుళం నిర్వహించనున్న ఈ జాబ్ మేళాలో సుమారు 20 ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయని, మొత్తం 972 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ వివరాలను తప్పనిసరిగా skilluniverse.apssdc.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకొని, రిఫరెన్స్ నంబర్‌తో పాటు రెజ్యూమే, ఆధార్ కార్డు, విద్యార్హతల ఒరిజినల్స్, జెరాక్స్ ప్రతులు, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో కలిపి కార్యక్రమానికి హాజరుకావాలని అధికారులు సూచించారు. మరిన్ని వివరాల కోసం 9550967353, 9704960160, 7095731303 నంబర్లను సంప్రదించాలని కోరారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఏపి.జి.ఎల్.ఐ. ఫైళ్లను ఇకపై ఆన్‌లైన్‌లోనే పంపాలి

**శ్రీకాకుళం, ఏప్రిల్ 16(వార్త):** ఏప్రిల్ 16 : ప్రభుత్వ ఉద్యోగుల గ్రూప్ ఇన్సూరెన్స్ (ఏపి.జి.ఎల్.ఐ)కి సంబంధించి పాత ఫైళ్లను ఇకపై ఆఫ్లైన్‌లో పంపించవద్దని, తప్పనిసరిగా ఆన్లైన్ ద్వారా పంపాలంటూ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఎస్.వి. సత్యనారాయణ సూచించారు. మే 2024 నుంచి https://nidhi.apcfss.in అనే వెబ్‌సైట్‌లోని నిధి పోర్టల్ ద్వారా మాత్రమే ఫైళ్లను అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు. జీవిత బీమా ఫైళ్ల వివరాలు, పాత బీమా ప్రీమియం, వాలంటరీ ప్రీమియం పెంపు వంటి డేటాను ఉద్యోగులు తమ యూజర్ లాగిన్ ద్వారా నిధి పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి సంబంధిత డీడీవోకు పంపించాలని తెలిపారు. 2024 ఫిబ్రవరి 16న ప్రభుత్వం జారీ చేసిన జివో నం.19 ప్రకారం ఈ మార్గదర్శకాలు అమల్లోకి వచ్చాయి. డీడీవోలు తమ యూజర్ ఐడీ ద్వారా ఈ ప్రక్రియను పూర్తి చేసి, ప్రాసెస్ చేసి, ఎన్హాన్స్‌మెంట్ టైల్‌ను జెనరేట్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పాత విధానంలో మానవీయంగా ఫైళ్లను పంపే విధానాన్ని ఇకపై అంగీకరించబోమని తెలిపారు. ఏపి.జి.ఎల్.ఐకి సంబంధించిన అన్ని ప్రక్రియలు ఇకపై పూర్తిగా ఆన్లైన్‌లోనే జరగాలన్నారు.



## జాతీయ ఉపాధి పథకంలో రోడ్డు నిర్మాణం

**పలాస, ఏప్రిల్ 16(వార్త) :** జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా బుధవారం కొండ వూరు పంచాయతీ లో 2025 2026 సంవత్సరం గాను కొత్త పని ప్రారంభించడం జరిగింది. తారు రోడ్డు నుంచి పెద్ద పర వరకు పని చేపట్టారు. ఈ పనికి అయ్యే వ్యయం నాలుగు లక్షల ఇరవై ఒక్కవేయి ఐదు వందల ఇరవై ఒక్క రూపాయి శాంక్షన్ అవ్వడం జరిగింది. ఎమ్మెల్యే శీరీషా చెప్పిన విధంగా ప్రతి చేతికి పనికి ప్రతి చేనికి నీరు అనే దృడ సంకల్పంతో మన అందరిని ముందుండి నడిపిస్తున్న ఎమ్మెల్యే శీరీషకి మా కొండ వూరు పంచాయతీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వజ్రపుకొత్తూరు మండలం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కోనారి కిరణ్ కుమార్, నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి లండ ధనరాజ్, స్థానిక ఎంపీటీసీ సూళ్ల చిట్టిబాబు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కోనారి శ్రీనివాస్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ గురుకులం విద్యార్థిని మీనాక్షి ప్రతిభ



**పలాస, ఏప్రిల్ 16(వార్త):** మందస మండలంలోని భైరిసారంగ పురం పంచాయతీ రాధాకృష్ణపురం గ్రామం సమీపంలో గల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని పి.మీనాక్షి ప్రతిభ చూపింది. బైపీసీ గ్రూపు చదువుతున్న మీనాక్షి 1000 మార్కులకు 975 మార్కులు సాధించి, టాపర్ గా నిలిచింది. 10వ తరగతి కూడా ఇదే గురుకులంలో చదువుకున్న ఆమె 562 మార్కులతో మంచి ప్రతిభ కనబరిచింది. మీనాక్షి తల్లిదండ్రులు జయలక్ష్మి, లక్ష్మణరావు కూలీలుగా పని చేస్తున్నారు. ఓ నిరుపేద కూలీ కుటుంబంలో జన్మించిన విద్యార్థిని మీనాక్షి ప్రభుత్వ విద్యాసంస్థలో చదువుతూ మంచి మార్కులు సాధించగా.. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం ప్రిన్సిపల్ లఖినాన జయలక్ష్మితో పాటు అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

## భార్యపై భర్త దాడి

**పలాస, ఏప్రిల్ 16(వార్త) :** పలాస మండలం లొద్దభద్రలో భార్య పై అనుమానంతో కిరాతక భర్త దాడి చేసిన ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం రేపింది. భార్య కుమారిపై అనుమానం పెంచుకున్న ఆమె భర్త కోనారి కాళిదాసు గత రాత్రి గొడవ పడ్డాడు. ఇరువురి మధ్య మాటా మాటా పెరగడంతో కోపోద్రిక్తుడైన కాళిదాసు కత్తెరతో భార్య శరీర భాగాలపై విచక్షణారహితంగా పొడిచాడు. ఈ ఘటనలో వీరి కుమార్తె కు కూడా స్వల్ప గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన కుమారి ప్రాణ భయంతో వీధుల్లోకి పరుగులు పెట్టింది. ప్రక్క వీధిలో ఓ ఇంటి ముందు పడి పోయి అపస్మారక స్థితిలోకి చేరుకుంది.. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. తీవ్రంగా గాయపడిన బాధితురాలిని స్థానికులు పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయించారు. పరిస్థితి విషమించడంతో ప్రాథమిక చికిత్స అనంతరం శ్రీకాకుళంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కు తరలించినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.కాళిదాసు వైజాగ్ లో రాడ్ బెండర్ (భవన నిర్మాణ కార్మికుడు ) కాగా, కుమారి టైలరింగ్, పెళ్లిళ్ల సీజన్ లో ఇంటింటికి వెళ్లి గాజుల వ్యాపారం చేస్తూ ఇద్దురు పిల్లలను పోషిస్తూ జీవనం సాగిస్తుందని తెలుస్తుంది. ఇటీవల స్వగ్రామానికి వచ్చిన కాళిదాసు భార్య పై అనుమానంతో ఈ ఘాతుకానికి పాల్పడినట్టు పోలీసులు తేల్చి చెప్పారు. బాధితురాలి పిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న కాశీబుగ్గ సిఐ సూర్యనారాయణ కేసు నమోదు చేసే దర్యాప్తు చేపట్టారు.



## నిర్వాసిత గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పిస్తాం

**-మహేంద్ర తనయ అఫ్ షోర్ నిర్వాసిత గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే**

**-ప్రతీ ఒక్క నిర్వాసిత కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ**

**-మెళియాపుట్టి మండలంలో పలు నిర్వాసిత గ్రామాల్లో రెవెన్యూ అధికారులతో కలిసి పర్యటించిన ఎంజీఆర్**



**మెళియాపుట్టి, ఏప్రిల్ 16(వార్త):** మెళియాపుట్టి మండలం మహేంద్ర తనయ అఫ్ షోర్ నిర్వాసిత గ్రామాలైన సవర చీపురుపల్లి,సవర దాసుపురం,అర్చనాపురం తదితర గ్రామాల్లో జిల్లా మంత్రివర్యులు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు,జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచనలతో బుధవారం టెక్కలి ఆర్డిఓ గారితో కలిసి పాతపట్నం శాసనసభ్యులు, అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్వాసిత గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పిస్తామని అలాగే ప్రతి ఒక్క నిర్వాశిత కుటుంబానికి కూడా ప్యాకేజీ అందించే విధంగా చర్యలు చెపట్టి అండగా ఉంటామని హామీ ఇచ్చారు అలాగే ఈ అఫ్ షోర్ ప్రాజెక్టు వలన చాలా గ్రామాలకు సాగునీరు, తాగు నీటికి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు త్వరితగతిన ప్రాజెక్టును పూర్తిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలియజేశారు

కార్యక్రమంలో మెళియాపుట్టి మండల తాహసిల్దార్, ఎంపీడీవో, ఇరిగేషన్ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూకబ్జాలపై చర్యలు తీసుకోండి

**-పలాస తహసీల్దార్‌కు వినతిపత్రం అందించిన టీడీపీ నాయకులు**

**పలాస, ఏప్రిల్ 16(వార్త) :** ప్రభుత్వ భూ ఆక్రమాలపై భూకబ్జాదాలను పై చర్య తీసుకోవాలని ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, టిడిపి నాయకులు బండ నాగరాజులు డిమాండ్ చేశారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల 31 వార్డులలో గత ప్రభుత్వ హయాములో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలని దేశం నేతలు డిమాండ్ చేస్తూ బుధవారం పలాస తహసిల్దార్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ దేశం అధ్యక్షులు బడ్డ నాగరాజు మాట్లాడుతూ సూది కొండ ఏరియా పురుషోత్తపురం సర్వే నెంబరు 346 లో సచివాలయం వెనుక భాగం సుమారు 80 సెంట్లు ప్రభుత్వ భూమి అవార్డు కౌన్సిలరు ప్రతినిధి శిష్టు గోపి ఆధ్వర్యంలో ఆక్రమణకు గురైందని గుర్తించమని అన్నారు. దీనిని ప్రభుత్వ పరం చేయాలని వారు కోరారు. అదేవిధంగా మున్సిపాలిటీ వ్యాప్తంగా చెరువులు కాలువలు స్మశానాలు వరద బట్టీలు కూడా ఆక్రమణకు గురయ్యాయని వీటిపై దర్యాప్తు చేయాలని ఎమ్మెల్యే శిరీష ద్వారా తాసిల్దార్ కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో లోడగల కామేశ్వరరావు, గాలి కృష్ణారావు, కొండే నరసింహ, 23 వ వార్డు నుంచి శ్రీకాంత్, చిన్ని తదితరులు పాల్గొన్నారు.



## అనుమతులు లేని లేఅవుట్లలో.. స్థలాలు కొనుగోలు చేయొద్దు

**-పరిశీలించిన కమిషనర్ రామారావు**

**పలాస, ఏప్రిల్ 16(వార్త) :** పలాస కాశీబుగ్గ జంట పట్టణాలలో అనుమతులు లేని లేఅవుట్లును కొనుగోలు చేయొద్దని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు అన్నారు. బుధవారం జంటపట్టాల్లోని పారిశుధ్య పరిస్థితిని తనిఖీ చేసి, అనుమతులు లేని లేఅవుట్లను పరిస్థితిని పరిశీలించారు. పలాస, కాశీబుగ్గ జంట పట్టణాల లో మునిసిపల్ కమీషనర్ పలు ప్రాంతాలలో అనగా కేటీ రోడ్డు, పాత జాతీయ రోడ్డు-5, అన్న క్యాంటీన్ రోడ్డు ఉదయపురం, గొడగుల వీధి తదితర ప్రాంతాలలో పర్యటించి, శానిటేషను ను పరిశీలించి, మెరుగైన శానిటేషను కొరకు సిబ్బంది కి తగు సూచనలు ఇచ్చారు. బిల్డింగ్ కట్టడా లపై, లే అవుట్ల పై వచ్చిన ఫిర్యాదుల పైనా, ఆయా బిల్డింగ్ లను, లే అవుట్లను స్వయంగా సందర్శించి వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్బంగా కమీషనర్ మాట్లాడుతూ జంట పట్టణాలలో ఇప్పటికే ప్రభుత్వం అనాధ రైజుడు లే అవుట్లుగా ప్రకటించి న ప్రాంతాలలో స్థలాలను కొనుగోలు చేయవద్దని, కొనుగోలు చేసేముందు పూర్తి వివరాలు తెలుసు కోవాలని విజ్ఞప్తి చేశారు. నిర్మాణం లో ఉన్న బిల్డింగ్ లకు ప్రభుత్వ నిభందనలు మేరకు మునిసిపల్ యాక్ట్ ప్రకారం అన్ని అనుమతులు తీసుకొన కుండా నిర్మానాలను కొనసాగించ వద్దని కోరారు. ఈ నిర్మానాలకు సంబందించిన పలు కేసులు న్యాయ స్థానము లలో పెండింగు లో ఉన్నందున ఆ కేసులను త్వరిత గతిన పరిష్కరించు కోవాలని కోరారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో తాగునీటి ఎద్దడి నివారణ కొరకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా జలజీవన్ మిషన్ (ఉద్దానం ప్రాజెక్ట్) నుంచి రాబోయే త్రాగునీటి సరఫరా కొరకు ఏర్పాటు చేస్తున్న పైప్ లైన్ ల నిర్మాణంలో భాగంగా అక్కుపల్లి జంక్షన్ వద్ద పైప్ లైన్ల నిర్మాణానికి ఆటంకంగా ఉన్న అక్కడి తాత్కాలిక ఆక్రమణదారులను అక్కడ నుంచి తొలగించుటకు గాను వారితో కమిషనర్ మాట్లాడారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## చలివేంద్రాల ఏర్పాటు ఇంకెప్పుడు?

**సరుబుజ్జిలి, ఏప్రిల్ 16(వార్త):** సరుబుజ్జిలి మండలం పరిధిలో ప్రతి వేసవిలో చలివేంద్రాలు ప్రారంభించడం అనవాయితీ. అయితే వేసవి చివర్లో చలివేంద్రాలు పెట్టి చేతులు దులుపుకోవడం అలవాటుగా మారింది. ఈ ఏడాది కూడా చలివేంద్రాలు ఇంతవరకు ఏర్పాటు కాలేదు. ఓ పక్కా ఎండలు మండుతున్న ఇంత వరకు చలివేంద్రాలు ఏర్పాటు కాలేదు. ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ ఇంతవరకు ఏ చర్యలు తీసుకోలేదు. దీంతో ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు తక్షణమే స్పందించి, చలివేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రతి కార్యకర్తను కలిసి సమస్యలు పరిష్కరిస్తా

**-కార్యకర్తే అధినేత అన్న మాటను ఆచరణలో పెడుతున్న ఎమ్మెల్యే**

**- ప్రతి బుధవారం నియోజకవర్గంలో కార్యకర్తలతో సమావేశం**

**-కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం**



**పాతపట్నం, ఏప్రిల్ 16(వార్త):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ఆదేశానుసారం పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో శాసనసభ్యులు వారి కార్యాలయం నందు కార్యకర్తే అధినేత సమావేశం కార్యకర్తలతో కలిసి నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ మామిడి గోవిందరావు గారు నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కార్యకర్తే అధినేత అనే మాటలను తెలుగుదేశం పార్టీ ఆచరణలో పెట్టింది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం అని అన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని సంస్థాగత నిర్మాణం తెలుగుదేశానికి ఉంది. ఇటీవలే కోటి సభ్యత్వలతో చరిత్ర సృష్టించి అతిపెద్ద కుటుంబంగా మారిన నేపద్యంలో కార్యకర్తే అధినేత అని కొనియాడారు. ఈ మేరకు నియోజకవర్గంలో ప్రతి బుధవారం కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తానని, వారి యొక్క సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తానని అన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణం అన్ని విభాగాలు కార్యక్రమాల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని అభినందిస్తాను. ఇటీవలే జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తమదైన శైలితో నమోదు చేయించిన నాయకులను సన్మానం చేస్తానని తెలియజేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గం ఐదు మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సినిమా కొరియోగ్రాఫర్ కుంది రాజాకు ఘన సన్మానం



**పలాస, ఏప్రిల్ 16(వార్త) :** వజ్రపుకొత్తూరు మండలం , అక్కుపల్లి గ్రామంలో అంతర్జాతీయ కళలు దినోత్సవం సందర్భంగా చలనచిత్ర డాన్స్ కొరియోగ్రాఫర్ రాక్ స్టార్ కుంది రాజాకు అక్కుపల్లి శ్రీరామా సేవా సంఘం ఆధ్వర్యంలో గ్రామ కళాకారులు, సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఉద్దాన తీరప్రాంతంలో మత్స్యకార కుటుంబములో జన్మించి గ్రామంలో చిన్న, చిన్న స్టేజీలపై తమ డాన్స్ ప్రదర్శనలతో తన జీవితాన్ని ఆరంభించి నేడు జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సుమారు 600 అవార్డులు కైవసం చేసుకొని నేడు ఓ మాట అనుకుందాం అనే తెలుగు చలన చిత్రంలో డాన్స్ కొరియాగ్రాఫర్ గా వర్క చేయడం మాకు, మా గ్రామానికి గర్వంగా ఉందని ప్రస్తుతం పలాస నియోజకవర్గంలో ఆర్డిఎక్స్ పేరుతో డాన్స్ పాఠశాల, ఈవెంట్స్ నడిపించడమే కాకుండా పలు పాఠశాల విద్యార్థులకు డాన్స్ శిక్షణతోపాటు శ్రీకాకుళం జిల్లా డాన్స్ యూనియన్ సెక్రటరీగా సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. పుట్టించిన తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి పేరు ప్రఖ్యాతలను నిలబెడుతున్న కుంది రాజాకు శ్రీ రామా సేవా సంఘం అధ్యక్షులు మోస వరప్రసాద రావు ప్రశంసించారు. ఈ సందర్భంగా అక్కుపల్లి గ్రామ భజన కళాకారులు గాయకులు డోలాకిస్ట్ తయ్యి మహేశ్వర రావు, హార్మోనిస్ట్ మద్దు నారాయణ, గాయకులు మద్దు లక్ష్మీ నారాయణ, కాస రాజుబాబు, పాలతీర్థపు కుర్మారావు, లండ వైకుంఠరావులను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించడమైనది. ప్రస్తుతం గ్రామంలో భజన కళాకారులు అందిస్తున్న కళమా తల్లి సేవలను పలువురు వ్యక్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామా సేవా సంఘం అధ్యక్షులు మోస వరప్రసాద రావు,ప్రధాన కార్యదర్శి అర్జాల ఈశ్వరరావు, కోశాధికారి కాస చలపతి, ఉప కార్యదర్శి సింగుపల్లి జగన్నాథం మాజీ ఎంపీటీసీ బర్రి భూపతి, గ్రామ మాజీ ఉప సర్పంచ్ సింగుపల్లి బాలకృష్ణ సంఘం సభ్యులు జోగి ఢిల్లీరాజు,కాస సోమ శేఖర్ , కె. యల్. నాయుడు,కాస ఈశ్వరరావు,అర్జాల జేజేరావు,సూరాడ లోకనాదం,జామి అనిల్ కుమార్, మద్దు మురళీ , పిన్నాసి శ్రీకాంత్ , మద్దు మాలయ్య , గండుపల్లి మహేష్, మద్దు వాసుదేవ్, కళాకారులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహనాల తనిఖీలు

**- నేర నియంత్రణకు పటిష్ట చర్యలు -గొప్పిలి వద్ద ప్రత్యేక సరిహద్దు చెక్ పోస్టు -ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 16(వార్త):** విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించి, నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టడం జరగుతుంది. శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు బుధవా రం సాయంత్రం శ్రీకాకుళం పట్టణ కేంద్రంగా,జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా జిల్లా పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టి ట్రాఫిక్ నియ మాలు,రోడ్డు భద్రత నియమాలు పై అవగాహన కల్పి స్తున్నారు. జిల్లాలో ఉన్న ప్రధాన చెక్ పోస్టుల మరియు గొప్పిలి వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద వాహన తనిఖీలు చేపట్టి గంజాయి, మద్యం మత్తు పదార్థాలు అక్రమ అక్రమ రవణాని అరికట్టే దిశగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తున్నారు. ద్విచక్ర వాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించా



లన్నారు. కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, పరిమితికి మించి అతివేగంగా వాహనాలు నడపరాదు అని, సూచించారు. రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘనలు, సరైన వాహన రికార్డులు లేని వారికి పోలీసులు జరిమానాలు విధిస్తున్నారు. రోడ్డు ప్రమాద నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.



## గరుడభద్రలో మహిళపై దాడి

**పలాస, ఏప్రిల్ 16(వార్త) :** వజ్రపు కొత్తూరు మండలం గరుడ భద్రలో జీడి తోటలకు వెళ్లే గోర్జి విషయంలో మహిళలు గొడవపడ్డారు. గోర్జిని నడక దారి కోసం విడిచి పెట్టాలని అడిగినందుకు జమిడి తులసమ్మ అదే గ్రామానికి చెందిన యెరుపల్లి కామమ్మ, సౌదాల పార్వతి, దివ్యలు మూకుమ్మడిగా దాడి చేసి కొట్టారు. ఈ ఘటనలో తులసమ్మకు గాయాలయ్యాయి. బాధితురాలిని కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ లో పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిసున్నారు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న కాశీబుగ్గ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## నిర్వాసితుల ప్రతి ఒక్కరికి న్యాయం జరిపిస్తా



**మెళియాపుట్టి, ఏప్రిల్ 16 (వార్త):** ఆఫ్షోర్ రిజర్వాయర్ నిర్మాణ ప్రక్రియకి సంబంధించి నిర్వాసితుల ప్రతి ఒక్కరికి న్యాయం జరిపిస్తానని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. నిర్వాసిత గ్రామాలైన సవర చీపురుపల్లి, సవర దాసుపురం, అర్చనాపురం తదితర గ్రామాల్లో సంబంధిత శాఖ అధికారులతో కలిసి బుధవారం నాడు పర్యటించి నిర్వాసితుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాసితులతో మాట్లాడుతూ నిర్వాసిత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు సాగునీరు, తాగునీరుతో పాటు అవసరమైన అభివృద్ధి పనులు జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్శనలో ఆయనతోపాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, సిబ్బంది, నిర్వాసిత గ్రామస్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ గౌతు శిరీషా చొరవతో మందసకు వెలుగులు

**మందస, ఏప్రిల్ 16(వార్త):** మందస పట్టణంలోని పాత తహశీల్దార్ కార్యాలయం నుండి వాసుదేవ పెరుమాళ్ ఆలయం వరకు వీధి దీపాలు లేక చీకటిగా ఉంటుంది. దీంతో సమస్య తీర్చమని జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ పండా స్థానిక ఎంఎల్ఏ గౌతు శిరీషా, మందస మేజర్ పంచాయతీ కార్యదర్శి బమ్మిడి నవీన్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. భక్తులు, ప్రజలకు కలుగుతున్న ఇబ్బంది దృష్ట్యా వారు వెంటనే స్పందించారు. రోజుల వ్యవధిలోనే వీధి దీపాలు ఏర్పాటు చేశారు. మందస యువత తరపున



సమస్య చూపించాం, అడిగాం, సాధించామని జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ పండా అన్నారు. మందస సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కరించిన ఎంఎల్ఏ గౌతు శిరీషా, నియోజవర్గ సమన్వయకర్త వై.వెంకన్నచౌదరికి పండా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546